సమస్యల పరిష్కారానికి నిధులు

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల: అస్మత్‌పూర్‌లో సీసీరోడ్డులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల, ఏప్రిల్ 19: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి బాటలు వేయనున్నట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం మంచాల మండలం ఆగపల్లి, కాగజ్‌ఘట్, జాపాల, అస్మత్‌పూర్ గ్రామాల్లో రూ. 4కోట్ల 72లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో జిల్లాలో మొదటి స్థానంలో ఉంచేందుకు ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకురానున్నట్లు చెప్పారు. అదేవిధంగా అస్మత్‌పూర్ గ్రామంలో రూ. 12లక్షల 69వేల 5వందల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సహకారం సంఘం చైర్మన్ హనుమంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మహిపాల్, మాజీ ఎంపీపీ జయమ్మ, మాజీ సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, తహసీల్దార్ కేవీవీ ప్రసాద్‌రావు, నాయకులు రాంరెడ్డి, వెంకటేశ్, వాజీద్, నరేందర్‌రెడ్డి, జంగయ్య, సంజీవ్, శివ, దశరథ, లింగమయ్య గౌడ్, సీహెచ్ సతీష్‌తో పాటు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత అందించాలి

తుర్కయాంజాల్ : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూతను అందజేస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధి కొహెడలోని ప్రభుత్వ పాఠశాలలో రూ.4 లక్షలతో క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ చైర్మన్ కుషాల్‌రెడ్డి నిర్మించిన కిచెన్‌షెడ్, డయాస్ షెడ్‌ను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూతను అందిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుపతిభాయి, దాతలు కుషాల్‌రెడ్డి, నాయకులు రాఘవేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

చిరు ధాన్యాల్లో అధిక పోషకాలు

పోషణ మాసంలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించిన అంగన్‌వాడీ టీచర్లు

ఆమనగల్లు, ఏప్రిల్ 19: చిరు ధాన్యాల్లో లభించే పోషకాలతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత అన్నారు. శనివారం ఆమనగల్లు పట్టణంలోని ఉదయనగర్ కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాస వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు విధిగా తీసుకోవాలని సూచించారు. మహిళలకు పరిశుభ్రత, చిరు ధాన్యాలు, పోషకాహారంపై అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. అనంతరం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి మహిమున, సీహెచ్‌వో విజయ, ఎంపీహెచ్ ఈవో తిరుపతిరెడ్డి, ఎంపీహెచ్‌వో నాగేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఏఎన్‌ఎం సీతాలక్ష్మి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

నందిగామ: రంగపూర్‌లో పోషణ మాసంలో అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఆమనగల్లు : పోషణ మాస కార్యక్రమంలో పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత

కొందుర్గు: పోషణమాసంలో పాల్గొన్న మహిళలు

పౌష్టికాహారంతో ఆరోగ్యం

కొందుర్గు : చౌదరిగూడ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణమాసంలో మాజీ సర్పంచ్ బాబురావు పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు ప్రతిరోజూ పాలు, పండ్లు, ఆకు కూరలు, పప్పు దినుసులు, చిరు ధాన్యాలు, జొన్నలు, రాగుల వంటి పదార్థాలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రజిత, నాయకులు వెంకన్న, బాలయ్య, మల్లయ్య, ఎల్లేశ్వర్, యాదగిరి, మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నందిగామ : నందిగామ మండలం రంగాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి హాజరై గర్భిణులు, బాలింతలు, మహిళల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీల్లో ఇచ్చే పోషకాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో నాట్కో ట్రస్టు సూర్యనారాయణ, ఝాన్సీ, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, సుజాత, సంతోష, మహిళలు పాల్గొన్నారు.

కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లివ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు యాదిరెడ్డి తదితరులు

పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 19: భవన నిర్మాణ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని, విద్య, వైద్యం ఉచితంగా అందించాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మున్సిపాలిటీ పరిధి రావినారాయణ రెడ్డి కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21, 22 తేదీల్లో శంషాబాద్‌లో నిర్వహించే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. 50 ఏండ్లు దాటిన ప్రతి కార్మికుడికీ రూ.10,000 చొప్పున పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మృతిచెందిన బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందించాలని, డెలివరీ అయిన మహిళా కార్మికులకు రూ.50 వేలు సాయం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు అజ్జేరా హరిసింగ్‌నాయక్, సంఘాల నాయకులు ప్రసాద్, కేతరాజు నరసింహ, ధూపం నిరంజన్, నరసింహ పాల్గొన్నారు.

కొత్తూరు పుర బడ్జెట్ రూ.40.41 కోట్లు

మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

కొత్తూరు, ఏప్రిల్ 19: కొత్తూరు పురపాలక సంఘం 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను రూ. 40.41 కోట్లుగా ఆమోదించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యా దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో బడ్జెట్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. 9.43 కోట్లు సాధారణ నిధుల నుంచి, గ్రాంట్లు 30.98 కోట్లు మొత్తం 40.41 కోట్లగా నిర్ణయించారు. బడ్జెట్ సమావేశానికి ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి తమ సహకారం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, సోమ్లానాయక్, అనిత, హేమ, జయమ్మ, కరుణశ్రీ, ప్రసన్నలత, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆమనగల్లు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్, నాయకులతో కలిసి శనివారం వరంగల్‌లో జరుగనున్న పార్టీ రజతోత్సవ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్‌గౌడ్, రఘు, వెంకటయ్య, బాలస్వామి, సాయిలు, వెంకటేశ్, సైదులు, శివకుమార్, రమేశ్, యాదయ్య, ప్రసాద్, కిరణ్, భాస్కర్, రమేశ్ నాయక్, పాల్గొన్నారు.

- ఆమనగల్లు, ఏప్రిల్ 19

కమిషనర్‌కు సన్మానం

పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 19: గ్రేడ్2 కమిషనర్‌గా ఉద్యోగోన్నతి పొందిన మున్సిపల్ కమిషనర్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పెద్దఅంబర్‌పేట పురపాలక డీఈఈ శివానందం, మేనేజర్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం రవీందర్‌రెడ్డిని సన్మానించారు. పలువురు ప్రజాప్రతినిధులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 19: షాద్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీలోని 7, 8వ వార్డుల్లో సీసీరోడ్డు, అంతర్గత మురుగుకాలువ నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. అదే విధంగా వేసవికాలం దృష్ట్యా పట్టణంలో ఎక్కడ ఎలాంటి నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మాజీ చైర్మన్ విశ్వం, మాజీ కౌన్సిలర్లు కృష్ణవేణి, శాంతమ్మ, నాయకులు చెన్నయ్య, విజయ్‌కుమార్, శ్రీశైలం, మురళీమోహన్, శ్రీధర్, గంగిరెడ్డి, ఇబ్రహీం, ప్రవీణ్ పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

ఎస్ఎఫ్ఐ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి శంకర్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 19 : ఈనెల 25, 26, 27 తేదీల్లో మూడురోజుల పాటు జరుగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ గురుకుల వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, అదే విధంగా ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్, ఔట్‌సోర్సింగ్, పర్మినెంట్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

ఇబ్రహీంపట్నం మండలం ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా లక్ష్మణ్, శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వినయ్, వినోద్, సహాయ కార్యదర్శులుగా శ్రీమరి, మధు, సాయిఫ్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, వంశీ, తరంగ్, శశి, వర్ధన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

మొయినాబాద్, ఏప్రిల్ 19 : గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి అహ్మద్ అన్నారు. గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా శనివారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 242 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టీకాలతో వానకాలంలో పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది కుమార్, బీంరావు, ఘోరేమియా, గోపాల మిత్ర శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

కేశంపేట, ఏప్రిల్ 19: సమాజ మార్పునకు కృషి చేసే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని కేశంపేట మండల విద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. కేశంపేట జడ్పీహెచ్ఎస్‌లో ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న వీరారెడ్డి సన్మాన సభను మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో జీహెచ్ఎం విద్యావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ సహజమన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు వీరారెడ్డి దంపతులను సన్మానించి ఆయన ఉపాధ్యాయ వృత్తికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు రామకృష్ణ, మల్లేశ్, ఎల్లయ్య, పాల్గొన్నారు.

గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి

కడ్తాల్, ఏప్రిల్ 19: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించే వరకు నిరాహార దీక్షను ఆపేదిలేదని మండల సాధన సమితి సభ్యులు పేర్కొన్నారు. తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష కొనసాగుతున్నది. శనివారం దీక్షలో వివిధ కుల సంఘాలకు చెందిన నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా మండల సాధన సమితి నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ నాయకులు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మండల కేంద్రంలో నిరసన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం



ఇంటి కప్పు కోట్టుపోయిన దృశ్యం

చెట్టు విరిగి ఇంటిపై పడిన దృశ్యం

తుర్కయాంజాల్, ఏప్రిల్ 19 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీలో గాలివాన బీభత్సం సృష్టించింది. శనివారం సాయంత్రం ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో మున్సిపాలిటీ పరిధిలోని పలు చెట్ల కొమ్మలు విరిగిపడిపోయాయి. సంఘీనగర్ ఉమర్‌ఖాన్‌గూడలో గాలివానతో చెట్లు విరిగి ఇళ్లపై పడిపోయాయి. అంతేగాక ఇంటి రేకులు గాలికి కోట్టుకుపోవడంతో నిత్యావసరాలు తడిసిపోయాయి. దెబ్బతిన్న ఇళ్ల యజమానులకు ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం చెల్లించడంతో పాటుగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని స్థానిక నాయకులు డిమాండ్ చేశారు.

పంట నష్టంపై నివేదికిస్తాం

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 19 : ఫరూఖ్‌నగర్ మండలంలోని బూర్గుల గ్రామంలో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి పంటను శనివారం పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి నిశాంత్‌కుమార్ తెలిపారు. 14 మంది రైతులకు చెందిన సుమారు 20 ఎకరాల వరి పంట దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. దెబ్బతిన్న పంట నష్టాన్ని గుర్తించి ఉన్నత అధికారులకు నివేదికను ఇవ్వనున్నట్లు తెలిపారు.

పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

మొయినాబాద్, ఏప్రిల్19: పేదలకు మొదటి ప్రాధాన్యత కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజామొయిజుద్దీన్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ వార్డు కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకోగా అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఇప్పటికే తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఆ జాబితాలో పూర్తిగా ఇల్లు లేకుండా ఇంటి స్థలం ఉన్న వారిని గుర్తించి జాబితాను తయారు చేయాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులకు సూచించారు. ఈ నెల 21 నుంచి 30 వరకు వార్డు ప్రత్యేక అధికారులు వచ్చి సర్వే చేస్తారని, ఎంపికైన లబ్ధిదారులకు వచ్చే నెల ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జమీల్, అధికారులు వెంకటేశ్, సంధ్య, సుదర్శన్, వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సిములు, ఏఎంసీ డైరెక్టర్‌లు సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పురాణం వీరభద్రస్వామి, సుధాకర్‌రెడ్డి, జోసప్, విజయరాజు పాల్గొన్నారు.

అర్హుల ఎంపికకు సభ్యులు సహకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

కేశంపేట, ఏప్రిల్ 19: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఎంపిక కమిటీ సభ్యులు సంబంధిత అధికారులతో సమన్వయంగా ముందుకు సాగాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవిచంద్రకుమార్‌రెడ్డి అన్నారు. కేశంపేట మండల పరిధిలోని అల్వాల గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కమిటీ సభ్యులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలానికి 748ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాల్సిన బాధ్యత ఇందిరమ్మ కమిటీ సభ్యులపై ఉందన్నారు. సమావేశంలో ఎంపీవో కిష్టయ్య, ఇరిగేషన్ ఏఈ గీత, డీటీ గీత, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అఘోరిపై చర్యలు తీసుకోవాలి

ఆమనగల్లు, ఏప్రిల్ 19: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అఘోరి(అల్లురి శ్రీనివాస్)పై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నాయకులు సీఐ జానకీరాంరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని చట్టాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ప్రజల మనోభావాలను కించపరుస్తున్న అఘోరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో మహేశ్, రమేశ్, బాలు, శ్రీశైలం, అల్లాజీ, జంగయ్య, విజయ్, గిరి, కుమార్, అయోధ్య, నర్సింహ, తరుణ్, భరత్, ప్రశాంత్, బాలరాజు, శ్రీకాంత్, జనార్దన్, రాములు, సుదర్శన్ ఉన్నారు.

వివేకానందుడి జీవిత చరిత్ర పుస్తకాల అందజేత

కేశంపేట, ఏప్రిల్ 19: మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలోగల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతోపాటు అంగన్‌వాడీ కేంద్రంలో వివేకానందుడి జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ.. స్వామివివేకానందుడి జీవితాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శి విజయ్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ నాగరాజు, ఉపాధ్యాయులు కరుణాకర్‌గౌడ్, కృష్ణారెడ్డి, లత, భూదేవి, గంగమ్మ, సుమలత, విజయ్‌కుమార్, నవనీత, రజిత, అరుణ, నాయకులు ఖాజాపాషా, జంగయ్య, ముత్యాలు, రాజేందర్, రామకృష్ణ, చంద్రయ్య, జంగేశ్, మోహిజ్‌ఖాన్, జానకీరాములు, జంగయ్య, కసబ్ వంశీ, అంజద్, కసబ్ శంకర్ పాల్గొన్నారు.

పట్టా భూముల్లో రోడ్డు వేయొద్దు

పాలాల మీదుగా వేస్తున్న రహదారి

కొందుర్గు, ఏప్రిల్ 19: పట్టా భూముల్లో బీటీరోడ్డును వేయొద్దని చౌదరిగూడ మండల పరిధిలోని ధర్మాతండా వాసులు, పలువురు రైతులు కోరుతున్నారు. పట్టా పొలాల మీదుగా రహదారి వేయడాన్ని శనివారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కేవలం 15ఇళ్లకోసం తమ భూములను పాడు చేస్తూ రూ.1.5కోట్లను వెచ్చించి రోడ్డు నిర్మాణం చేపట్టడం సరికాదన్నారు. రహదారి మంజూరైన దారిని వదిలి దగ్గరగా ఉన్న రూటు ద్వారా రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్ పనులను వెంటనే నిలిపి వేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మొయినాబాద్, ఏప్రిల్19: చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని విద్యుత్ ఏఈ బానోతు హాము శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని విజయనవ్య ఫీడర్ 11 కేవీ నుంచి ఉదయం 10 గంటల నుంచి 1 గంటల వరకు, సురంగల్ ఫీడర్ నుంచి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. కావున మొయినాబాద్‌లోని ముస్తాఫా హిల్స్, మొయినాబాద్‌లోని దుంపగడ్డ, సురంగల్‌లోని క్వార్టర్స్ బ్రీజీ ఫామ్స్, అమ్డాపూర్ రోడ్డులోని ఇండస్ట్రీయల్, ఫామ్ హౌస్‌లకు కూడా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కేశంపేట, ఏప్రిల్ 19: మండల పరిధిలోని సంతాపూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బీఆర్ఎస్ యువ నాయకుడు సాజిద్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో బుగ్గారెడ్డి దవాఖాన షాద్‌నగర్ వైద్యులు పాల్గొని గ్రామస్తులను పరీక్షించారు. ఈ సందర్భంగా సాజిద్ మాట్లాడుతూ.. గ్రామంలోని 170మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వరలక్ష్మీప్రభాకర్‌రెడ్డి, గ్రామస్తులు కృష్ణయ్య, బాలరాజు, మహిపాల్, కళమ్మ, సురేశ్, లక్ష్మీనారాయణ, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.